విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
శనివారం 1 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

లింగ నిర్ధారణ నిషేద చట్టం పక్కాగా అమలు చేయాలి:డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: లింగ నిర్ధారణ పరీక్షలను బహిరంగపరచడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.సుజాత అన్నారు.శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు కొరకు జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డియంహెచ్ఓ మాట్లాడుతూ పిసిపి ఎన్‌డిటి చట్టం ప్రధాన లక్ష్యం లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడం భ్రూణహత్యలను తగ్గించడమేనని అన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులుచట్టానికి లోబడితమ స్కానింగ్ కేంద్రాలు నిర్వహించుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, చట్ట నియమనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డా.సర్ధార్ సుల్తానా, డా.సి హెచ్ కిరణ్, అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వర్ణ రెడ్డి, డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.ఎల్ దయాకర్, ఎన్‌జి ఓలు జి. కవితరెడ్డి, ఐశ్రీనివాసరావు,కె. కుసుమకుమారి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 9న ఆత్మకూరులో పెద్దఎత్తున

అభివృద్ధి పనులకు శ్రీకారం: మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : గత పదేళ్లుగా ఆత్మకూరు నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనుల ప్రారంభానికి తిరిగి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడ మొదలుపెట్టామో అక్కడే పనులన్నీ ఆగిపోయాయని, ఆ పనులన్నింటిని తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9న నలుగురు మంత్రులతో ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయించనున్నట్లు చెప్పారు. మంత్రులు పొంగూరు నారాయణ,సత్య కుమార్ యాదవ్, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాపంగా టిడ్కో గృహాల సముదాయాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రామాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి అనుమతులు ఇచ్చారని, తొలుత ఆత్మకూరు టిడ్కో కాలనీ నుంచి ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరుకు మంజూరైన బీసీ బాలికల గురుకుల పాఠశాలను తాత్కాలికకంగా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకు అవసరమైన ఫర్నీచర్,ఎలక్ట్రికల్ సామాగ్రి, ఇతర సదుపాయాలను కలెక్టర్ నిధులు,దాతల సహకారంతో సమకూర్చినట్లు చెప్పారు. 9.6 కోట్ల తో ఆత్మకూరు పట్టణానికి తాగునీటి సరఫరా కోసం అమృత్–2 పథకానికి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఆధునీకరించిన ఆత్మకూరు ఆర్ అండ్‌బి అతిథి గృహం ప్రారంభిస్తామన్నారు. ఆత్మకూరు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుంచి బైపాస్ రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు మండల కాంప్లెక్స్ వద్ద జడ్పీ నిధులు 1.70కోట్లతో పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్‌లో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 107మంది వికలాంగులకు మోటరైజ్‌డ్ ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. 30లక్షలతో ఆత్మకూరు మున్సిపాలిటీకి లిఫ్ట్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో ఆత్మకూరు రిజర్వాయర్ బ్యూటిఫికేషన్ పనులు, నూడా నిధులు రూ.కోటితో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభానికి చర్యలు చేపట్టామని, వంద పడకల ఆసుపత్రి స్థాయిని కూడా పెంచేందుకు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి ఆనం చెప్పారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధం కావాలన్నారు. అందరి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు త్వరగాపూర్తి చేసి మంత్రులపర్యటనను విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.

రూ.8400 కోట్ల అంచనాతో జల్‌జీవన్ మిషన్ పనులు:

ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అన్నారు. గ్రామీణ వ్యవస్థకు మెరుగులుదిద్దుతూ,

2లో

నట్టింటిలోకి సిమెంటు రోడ్డా ....?

ముక్కున వేలు వేసుకుంటున్న జనం

విశాలాంధ్ర – ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని కరేడు పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు నాణ్యత లేకపోయినా ప్రభుత్వం వారు నిర్ణయించిన క్వాలిటీ ఉండకపోయినా అధికారులను తప్పుదోవ పట్టించి కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వేస్తున్నాడని అనుకోవచ్చు కానీ ఒక ఇంటికి నేరుగా ఆ ఇంటి సంసైడ్ కింద గుండా సిమెంట్ రోడ్డు వేస్తున్న అధికారులు పట్టించుకోలేదంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.కాంట్రాక్టర్‌తన సొంత నిర్ణయంతో ఒక ఇంటి సంసైడ్ కింద గుండా ప్రభుత్వ ధనముతో రోడ్డు నిర్మించారు. అయితే ఎక్కడైనా సీసీ రోడ్డు నిర్మించే సమయంలో అక్కడ అధికారులు పర్యవేక్షించి క్వాలిటీని చెక్ చేసుకుంటూ ప్రభుత్వ సొమ్ము వృధా కాకుండా ఇచ్చిన వర్క్ ఆర్డర్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా పర్యవేక్షించాలి అలా పర్యవేక్షించవలసిన అధికారులు ఆ పని వైపుకన్నెత్తి కూడా చూడకపోవడం తోకాంట్రాక్టర్ ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నారు దాంట్లో సరైన నాణ్యత లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు గతంలో కూడా ఇలాంటి గుత్తేదారు ఒకరు అదే పంచాయతీ ఉప్పరపాలెం పరిసర ప్రాంతాల్లోప్రభుత్వ పాఠశాల నిర్మిస్తే అది ప్రారంభానికి ముందే కుప్పకూలిపోయిన దాఖలాలు

2

ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై

గ్రామాలలో అవగాహన కల్పించాలి

రవాణా శాఖ అధికారి. టీ వి ఎస్ లక్ష్మీ

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం 31 01 2025 న కందుకూరు ఏరియా హాస్పిటల్ లో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై "గుడ్ సమారిటన్ లా " అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ప్రమాదం జరిగిన వెంటనే ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో బాదితులకు మీ వంతు సహాయం అందించేలా వారిని హాస్పిటల్ కు చేర్చే విధంగా ఒక్క ప్రాణాన్నైనా కాపాడే విధంగా బాధ్యత తీసుకోవాలని ఆర్ టి ఓ టీవీఎస్ లక్ష్మి వైద్యశాల సిబ్బంది తో మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలచే ప్రతిజ్ఞ చేపించినారు.. అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కోటారెడ్డి హాస్పిటల్ మరియు అజ్మల్ హుస్సేన్ నర్సింగ్ హోమ్ నందు కూడా ఈ యొక్క కార్యక్రమం నిర్వహించి వాల్ పోస్టర్లను విడుదల చేసి హాస్పిటల్లో అంటించడం జరిగింది. ఈ

2లో

మా ప్రాణాలు తీసి భూములు తీసుకోండి

ఆనెమడుగు గ్రామ సభలో అధికారులపై ఎదురు తిరిగిన గ్రామస్తులు

విశాలాంధ్ర– కావలి రూరల్: భూ సేకరణకు మా భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేదే లేదని, అంతగా మా భూములు కావాలంటే మా ప్రాణాలు తీసి భూములు తీసుకోవాలని ఆనెమడుగు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు తెగేసి చెప్పారు. శుక్రవారం కావలి మండలం ఆనెమడుగు గ్రామంలో ఆర్డీవో వంశీకృష్ణ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, మారిటన్ బోర్డు తాసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులు రెవెన్యూ అధికారులపై తిరగబడ్డారు. రామయ్య పట్నం పోర్టు కు సంబంధించి భూ సేకరణలో భాగంగా రెవెన్యూ అధికారులు గ్రామస్తులను మీ భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహార రేటు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మొత్తం ఆనెమడుగు గ్రామంలో 2వేలకు పైనే భూములు ఉన్నాయి. ఈ భూములను భూ సేకరణలో భాగంగా ధర నిర్ణయించడానికి రెవెన్యూ అధికారులు, మరిటన్ బోర్డు అధికారులు గ్రామానికి వచ్చి గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులు నిర్ణయాన్ని తెలుసుకోవాలని ప్రయత్నించారు. మెట్ట భూములకు ఎనిమిది లక్షల 79 వేలుగా నిర్ణయించగా, మాగాని భూములకు 11 లక్షలు మేర అధికారులు ధర తెలపడంతో ఒక్కసారిగా గ్రామస్తులు అధికారులపై తిరగబడ్డారు. మీరెవరు మా భూములకు ధర నిర్ణయించడం, మా భూములను

2

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర– ఉదయగిరి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 2వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని షాది మంజుల్లో సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు వరికుంటపాడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని జనవిజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్ గాజులపల్లి రామిరెడ్డి శుక్రవారం తెలిపారు. తరగతి గదిని ఆకర్షణీయంగా రూపొందించడం ఎలా అనే అంశం మీద విశ్వం- మనం అనే అంశంపై శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలను నెల్లూరు అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సర్వ శిక్షణ అధికారి వెంకటసుబ్బయ్య ప్రారంభిస్తారన్నారు. ఉదయగిరి డివిజన్లోని ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలని కోరారు

స్వామివారికి ఘనంగా పాలకి సేవ

విశాలాంధ్ర –మనుబోలు: మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మంది రంలో గురువారం రాత్రి స్వామివారికి ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకిని తమ భుజాలపై ఉంచుకొని సాయి నామస్మరణ చేస్తూ గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. సాయి భక్త భజన బృందం వారిచే భజనలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలులోని వెంకటరమణ క్యాటరింగ్ యజమాని వెలుగు నాగరాజు, వెంకట రమణమ్మ దంపతులు వీరి కుమారులు నాగచరణ్, విజయ్ కుమార్ లు వ్యవహరించారు. ఈ పూజల లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పీకేపాడులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర –అనంతసాగరం : అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలో ఆదివారంహెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎస్ఆర్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరుగునున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు ఆర్ వెంకటరమణారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి న్యూరో సర్జన్ డాక్టర్ దువ్వూరు దయాకర్ రెడ్డి, డాక్టర్ బి సుధాకర్ రానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

స్టేషన్‌లో ప్రేమ జంటకు పెళ్లి

విశాలాంధ్ర-అనంతసాగరం : సోమశిల గ్రామానికి చెంది ఒకే సామాజిక వర్గానికి చెందిన తుపాకుల పవన్ కుమార్, కటారి హేమలత ప్రేమ వివాదానికి దారితీసి గత కొన్ని రోజులుగా సమస్య రగులుతోంది. సోమశిల పోలీస్ స్టేషన్లో రెండు కుటుంబాల మధ్య గ్రామ పెద్దలు వివాహానికి అంగీకారం తెలపడంతో ఆశ్రమంలో శుక్రవారం ఉదయం వివాహం జరిగింది. భవిష్యత్తులో మేజర్లు అయిన ప్రేమ జంటకు ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ఉండేలా పోలీసులు ఇరు కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ దశరథ రామయ్య, కానిస్టేబుల్ వరలక్ష్మి, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర –ఉదయగిరి: భారత రాజ్యాంగం పై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహశీల్దార్ షాజియా బేగం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు అధ్యక్షతన సివిల్ రైట్స్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్, ఎస్ ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఫండ్స్ డైరెక్టర్ పివి రమణయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు కల్పించిన హక్కులను స్వేచ్ఛను వివరించారు. అంటరానితనం నిర్మూలన తదితర కేసులు వాటి పరిష్కార సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ అభివృద్ధి భాగంగా ప్రభుత్వ పథకాలు జల జీవన మిషన్ పెన్షన్ లు తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నూతనంగా ప్రభుత్వం తిరుమలపురంలో ఏర్పాటు చేసిన సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించి త్వరలోనే కొండాయపాలెం పంచాయతీలు ప్రారంభమవుతుందని తదితర అంశాలపై శాఖల వారీగా వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ అధికారిని ఆదిలక్ష్మి ఆర్ ఐ సురేంద్ర పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం వీఆర్ ఓ మాల కొండయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

సర్వసభ్య సమావేశంలో అధికారులపై ధ్వజమెత్తిన సర్పంచులు

సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన కార్యదర్శులు

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎంపీడీవో వై. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి చేసిన సర్పంచులకి బిల్లులు కాకుండా యం బుక్కుల్లో సంతకాలు చేయకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని పలువురు సర్పంచులు అధికారులపై ధ్వజమెచ్చారు. ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి పాలెం సర్పంచ్ మాట్లాడుతూ మండలంలోని అమ్మవారి పాలెంలో పారిశుద్ధ్య కార్యక్రమం మంచినీటి పైపులైన్లు రిపేరు, జంగిల్సు క్లియరెన్స్, బ్లీచింగ్, ఫాగింగ్ తదితర అభివృద్ధి పనులు కోసం మూడు లక్షల రూపాయలకు పైగా సర్పంచ్ మల్లీభోయిన యానాదయ్య ఖర్చు చేశానని అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు ఖర్చు చేసుకునేందుకు వీలుగా తీర్మానం చేసి ఏం బుక్కులు రాశారు .పంచాయతీలో నిధులు ఉన్న ఆ గ్రామ కార్యదర్శి మహేష్ బిల్లులు కాకుండా అడ్డుకుంటున్నాడని, తొమ్మిది నెలల నుంచి బిల్లులు కాలేదని సర్పంచ్ సర్వసభ్య సమావేశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు.చేవూరులో 20 విద్యుత్ స్తంభాలతో లైను వేయడానికి ఏడాది కాలం నుంచి విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఇదిగో చేస్తాం అదిగో చేస్తామని పనులు వాయిదాలు వేస్తూ విద్యుత్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చేవూరు గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.కర్లపాలెం లో విద్యుత్తు లైన్లు సరిచేయాలని సర్పంచ్ చాపల రమణయ్య విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. పాజర్ల నుంచి పొట్లూరు వరకు తారు రోడ్డు మంజూరు కాగా గ్రావిల్ రోడ్డు వేసి దాని పైన తారు వేయకపోవడంతో రోడ్డు అక్కడక్కడ లేచిపోయి దెబ్బతింటుందని పాజర్ల గ్రామ సర్పంచ్ పాటి.వెంకటేశ్వర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగటం లేదని సర్పంచులు అది కారులపై ధ్వజమెత్తారు. ఎన్ని సర్వసభ్యసమావేశాలలో సమస్యలు చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి కొంతమంది శాఖ అధికారులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి మారుతి రావు,మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాగర్,ఐసి డిఎస్ సిడి పిఓ అరుణ,ఎంఈఓ గోవర్ధన్, హౌసింగ్ సుబ్బారావు , ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో అబ్దుల్లా తదితర అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం: మంత్రి ఆనం

(మొదటి పేజి తరువాయి) తాగునీటి సౌకర్యాన్ని విస్తృతపరిచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోలేదని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 10 నుంచి 15శాతం ఇళ్లకు కూడా కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు, డిఇలు స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి పనులను ప్రతిపాదించాలని సూచించారు. థర్డ్‌పార్టీ కన్సల్టెన్సీలను కూడా ఏర్పాటుచేశామని, అధికారుల సమన్వయంతో వీరు పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేయనున్నట్లు చెప్పారు. ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లా జనాభా 20.09లక్షలు కాగా 2058లో 27.52లక్షలుగా అంచనావేసినట్లు మంత్రి చెప్పారు. సోమశిల, కండలేరు జలాశయాల నీటిని వినియోగించుకుని ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2058 సంవత్సరం జనాభా అవసరాల కను గుణంగా నీటిని అందించేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు.సోమశిల నుంచి 24 మండలాలకు 1.58 టిఎంసిలు, కండలేరు నుంచి 23 మండలాలకు 2.64 టిఎంసిల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపనున్నామన్నారు. అమృతధార-2 పేరుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రూ. 8400 కోట్లతో ప్రజల దాహార్తి శాశ్వతంగా తీర్చడానికి బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్, ఆర్‌డబ్ల్యుఎస్, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అం డ్‌బి, నెల్లూరుమున్సిపల్ పబ్లిక్‌హెల్త్. పంచాయతీరాజ్ ఎస్‌ఇలు వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్, మోహన్, అశోక్ కుమార్, జడ్పీ సీఈవో విద్యారమ, రమేష్ నాథ్, ఆత్మకూరు ఆస్పత్రి సూపరెం టెండెంట్ శేషరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గ్రామాలలో అవగాహన కల్పించాలి

(మొదటి పేజి తరువాయి) భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్) క్షతగాత్రులకు సహాయం చేసిన వ్యక్తినీ 'గుడ్ సమరిటన్' గా గుర్తించి ప్రభుత్వం వారు నగదు రూ.5000/- ప్రోత్సాహకం ఇస్తుందన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని ప్రమాదం జరిగిన గంట లోపల బాధలకు వైద్య చికిత్స అందిస్తే ప్రాణాలు నిలబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ఏరియా హాస్పిటల్ సూపరింటెం డెంట్ .ఎం.శకుంతల , నెల్లూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ మల్లికార్జున్ రెడ్డి, మరియు రవాణా శాఖ, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

నట్టింటిలోకి సిమెంటు రోడ్డా ....?

(మొదటి పేజి తరువాయి) కలవు ఇలాంటి వారిని ప్రోత్సహిస్తూ అధికారులు వారు చెప్పిన కాడికి బిల్లులు పెట్టుకుంటూ వారిచే మామూలుగా ఆశపడి ఇలా చేస్తున్నారని ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు ఇప్పుడు ఇక్కడ పరిస్థితి చూస్తే ఆ ఇల్లు గల వ్యక్తి రోడ్ లో ఇల్లు కట్టాడా లేక వాళ్ళింట్లోనే రోడ్డు వేశారా అర్థం కాని పరిస్థితి ఇప్పుడు ఒకవేళ అధికారులు స్పందిస్తే రోడ్డును తొలగిస్తారా లేక రోడ్డుపై ఉన్న సంసేడ్ని తొలగిస్తారా లేక ఇలా అవకతవక లకు పాల్పడిన వారిబిల్లులు నిలిపివేస్తారా అధికారులే తేల్చుకోవాలంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోతే అక్కడ ఉన్న కొందరు మా ఇంటికి కూడా చుట్టూ ప్రహరీ కట్టిందని అడిగేటువంటి పరిస్థితులు లేకపోలేదు ఏమి జరగనున్నదో వేచి చూడాలి

మా ప్రాణాలు తీసి భూములు తీసుకోండి

(మొదటి పేజి తరువాయి) భూ సేకరణకు ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పారు. అనాది నుంచి మా గ్రామం వ్యవసాయ%శీ% పై ఆధారపడి జీవిస్తున్నాం. అంతేకాకుండా పాడి పరిశ్రమ, కల్లుగీత మీద ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. మాకు జీవన దరమైన భూములను భూ సేకరణకు ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే మా ప్రాణాలను తీసి భూములను తీసుకోవాలని గ్రామస్తులు గ్రామసభలో రసభస సృష్టించారు. కొందరైతే కుర్చీలను అధికారులపై వేయటానికి ప్రయత్నించరు. అధికారులపై గ్రామస్తులందరూ ఒకే మాటపై నిలబడి ఎదురు తిరిగారు. అధికారులు మా భూములు ధరలను నిర్మించడానికి మీరు ఎవరు, మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులు తీరు పై అసహనం వ్యక్తం చేసిన గ్రామస్తులు!..

గ్రామంలో గ్రామ సభ నిర్వహించేటప్పుడు ముందుగా దండోరా వేసి తెలియపరచాలి. ఎవరికి చెప్పకుండా, పంచాయతీ సర్పంచ్ కి తెలియపరచకుండా, గ్రామస్తులు అందరికీ తెలిసేలా దండోరా వేయ్యలేదు. ఎక్కడో ఊరు చివరన దండోర వేసి గ్రామ సభ నిర్వహించడంతో గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మీడియా కూడా సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా గ్రామ సభ నిర్వహించడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అంతేకాకుండా అధికారులపై కుర్చీలు ఎత్తి దాడి చేయడానికి గ్రామస్తులు ప్రయత్నం చేయటం గమనార్కం.గత పాలకులు విజయ సాయి రెడ్డి ఆనెమడుగు గ్రామానికి వచ్చినప్పుడు భూ సేకరణలో భాగంగా ఎక్కడ భూమికి 25 లక్షలగా అప్పుడు గ్రామస్తులు అంగీకరించకపోతే 30 లక్షల వరకు ఇప్పించడానికి ప్రభుత్వంతో మాట్లాడతామని తెలపటం జరిగింది. ప్రస్తుతం అధికారులు మెట్ట భూమికి 8,79, వేలు, మాగాని భూమికి 11 లక్షలు గా ధర అంచనాలు వేసి పై అధికారులకు నివేదిక పంపిస్తున్నామని తెలపడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను గ్రామ సభ నుంచి వెళ్లిపోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు గ్రామసభ వదిలి వెళ్ళకపోతే ప్రాణాలను తీసుకుంటామని అధికారుల ముందు తెగేసి చెప్పడంతో చేసేదేమి లేక రెవిన్యూ అధికారులు అక్కడినుంచి వెళ్లిపోయారు.

డంపింగ్‌యాడ్ షెడ్‌ను సందర్శించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: లింగ సముద్రం మండలం చినపవనిలోని డంపింగ్ యాడ్ ను గురువారం ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు సందర్శించారు. డంపింగ్ యాడ్ కు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొని రావాలని చెప్పారు. షెడ్ చుట్టూ ఉన్న జంగిన్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రషీద్ బాషాను ఆదేశించారు. పంచాయతీ లోని చెత్తను సేకరించి డంపింగ్ యాడ్ కు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి రషీద్ బాష, తెలుగుదేశం నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనకు తరలిరండి

విశాలాంధ్ర-రాపూరు: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7 వతేదీ లక్షల డప్పు లు,వేల గొంతులు, మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు ఉదయం 11 గంటలకు ఎల్ బి స్టేడియం నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీకి ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకన వెసుకొని, ఈ ప్రదర్శనలో పాల్గొనాలని, ప్రపంచం మాదిగల వైపు చూడాలని గోవిందు రంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. రాపూరు మండలంలోని రావిగుంట పల్లిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ దండోరా డప్పు కొడుతూ సమావేశాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే ఇప్పటికి ఎక్కడ జరగని సాంస్కృతిక ప్రదర్శన అవుతుందని, ఈ ప్రపంచం మాదిగలవైపు చూస్తుందని మాదిగల్ని ప్రపంచం చూడాలంటే ఈ ప్రదర్శనకు మాదిగలు అందరు హాజరు కావాలని గోవిందు రంగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేషం వెంకటయ్య, శాసం రత్నయ్య, సర్వేపల్లి పెంచలయ్య, శాసం పెంచలయ్య, మాదిగ స్టూడెంట్ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు అందజేత

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: తనకు భవిష్యత్ అందించిన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆత్మస్థైర్యం ఇచ్చేందుకు పోస్టుమాస్టర్ ప్రదీప్ కుమార్ తన పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు మండల పరిధిలోని నలదల పూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న ప్రదీప్ తన పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలపూరులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరికీ 2025 మార్చిలో జరగబోయే పరీక్షల కోసం ఎగ్జామినేషన్ ప్యాడ్స్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమనకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరకాయల మాధవరావు అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఆత్మస్థైయంతో 10వ తరగతి పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు అందుకో వాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు మరియు సిబ్బంది అందరూ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రదీప్ కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థుల కొరకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రదీప్ కు తెలియజేశారు.

ఎస్సీ మాదిగ కాలనీలోని ఎంపీపీ స్కూల్‌ను కొనసాగించాలి

సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎస్ఎంసి చైర్మన్

విశాలాంధ్ర– వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోలినేని పాలెం గ్రామం ఎస్సీ మాదిగ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, పోలినేని పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయాలని ఎస్ఎంసి చైర్మన్ గాజులవర్తి సౌజన్య అన్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ సౌజన్య మాట్లాడుతూ.. పోలినేని పాలెం ఎస్సీ మాదిగ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను పోలినేనిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను తక్షణం నిలుపుదల చేయాలని ఆమె కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ

విశాలాంధ్ర–ఉదయగిరి: దోమల వ్యాప్తి ద్వారా డెంగ్యూ, చికెన్ గన్యా, విషపూరిత జ్వరాలు విజృంభించే అవకాశం మెండుగా ఉందని ఇంటితో పాటు, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ను, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ వాసులతో మాట్లాడుతూ మలేరియా,డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చేసే దోమల లార్వాలను నిర్మూలించవచ్చని ఆమె తెలిపారు. రాత్రిపూట దోమ కాటు నుండి రక్షణకు దోమతెరలు వాడాలని, ఇంటిల్లిపాది వేపాకు పొగను వేసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలను ఆమె కోరారు. ఇంటింటి లార్వా సర్వేను పరిశీలించి ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించి ఓపిని పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని జ్వరం కేసులు నమోదవుతున్నాయి, రికార్డులు సక్రమంగా రాస్తున్నారా లేదా అని ఎం ఎల్ హెచ్‌పిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది కే రాజేశ్వరి, డి చంద్రకళ,సుహాసిని, అనిత పాల్గొన్నారు.

ఇస్తిమాకు విపిఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇస్తిమా పేరిట జరిగే ఇస్లామిక్ శాంతిసభలు కోవూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించడం చాలా ఆనందంగా వుందన్నారు వేమిరెడ్డి దంపతులు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి కొడవలూరు మండలం చంద్రశేఖర పురం వద్ద తబ్లిగ్ జమాత్ నిర్వహించే రాష్ట్ర స్థాయి ఇస్తిమా గ్రౌండ్ నుఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సందర్శించారు. ఫిబ్రవరి 22,23 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఇస్తిమా సందర్భంగా ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నలు మూలల నుంచి దాదాపు రెండు లక్షల మంది హాజరయ్యే ఇస్తిమాకు ప్రభుత్వ పరంగా తాగునీరు, శానిటేషన్, విద్యుత్, రవాణా తదితర సౌకర్యాల కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇస్తిమా నిర్వహణకు 25 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇస్తిమా విజయవంతం చేసేందుకు పరిసర గ్రామాలప్రజలు సహకరించాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. ఫిబ్రవరి 22, 23 తేదీలలో రెండు రోజులపాటు ఇస్తిమా నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలని కోరారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ గారు మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతుల సహాయ సహకారాలు ముస్లిం పెద్దల పక్షాన ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలతో వుండాలని ముస్లిం మతపెద్దలు వేమిరెడ్డి దంపతులకు ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి జాకీర్ షరీఫ్,మైనారిటీ నాయకులు నన్నే సాహెబ్ లతో పాటు పలువురు కొడవలూరు టిడిపి నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహణ

విశాలాంధ్ర– రాపూరు: రాపూరు మం దలం లో జనవరి 20 తేది నుండి 31 వ తేది వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. 31 వతేది శుక్రవారం రాపూరు మేజర్ పంచా యతీ లోని సైదాదుపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఏడిఎం వి అనిల్ కుమార్ ఏడి,ఏ హెచ్ రా పూరు,ఎం వి రమణారెడ్డి ప్రారంభించారు. దూడలకు మరియు గొర్రెలకు డిటికింక్ స్ప్రేయర్ ద్వార వినియేగిం చారు.పశువులకు సాధారణ చికి త్స మరియు గర్భకోశ వ్యాధులకు చికిత్సనందించారు . ఈ సందర్భంగా ఏడి అనిల్ కుమార్ మాట్లాడు తు ఈ శిబిరాలు ద్వారా మండలంలో 2015 పెద్ద పశువులకు,1280 దూడలకు,6815 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందుల ను పంపిణీ చెశామని, 13700 గొర్రె లకు షీప్ ప్యాక్స్ టీకాలు వేసియున్నామని తెలియ జెసారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు, డాక్టర్ ఎస్. సుప్రజ,జె వి ఓ రమణయ్య,ఏ హె చ్ ఏ వెంకట రమణారెడ్డి,ఆనంద బాబు,పెంచాలి రెడ్డి,చంద్రశేఖర్, చెంచురావు,పవన్ కుమార్,శ్రీదేవి, మహేంద్రా,శిరీషా,జాన్ స్టైట ము ర్రె,భవాని,అన్వర్ బాష,అఖిల్,శీను రమణయ్య, రవీంద్రా, కుమార్ పాల్గొన్నారు.

వెంకటరెడ్డి పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రోజు మండల వ్యవసాయశాఖ అధికారి ప్రతాప్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం వరి ఎక్కువ మోతాదులో సాగు చేయడం జరిగిందనితెలిపారు. మండలంలో పంట నమోదు 94% పూర్తి అయిందని పంట నమోదు చేసుకొని రైతులు ఎవరైనా వున్నట్లైతే రైతు సేవాకేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని తెలిపారు..పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలవలన పంట జరిగితే ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకోవచ్చుఅని తెలిపారు. అదేవిధంగా వరి పైరు లో ఎలుకలు బెడద నివారణకి సామూహిక ఎలుకల నివారణ కింద పూర్తి రాయితీతోటి ఎలుకల మందు సరఫరా చేయడం జరుగుతుందని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా వరి పంటలో అధిక మొత్తంలో యూరియా వాడటం వలన అగ్గి తెగులు వస్తుందని యూరియాతో పాటు పొటాష్ కూడా కలిపి తక్కువ మోతాదులో వేసుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ నరేష్ కుమార్, రామకృష్ణ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

కోవూరులో వైసిపికి భారీ షాక్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి వైస్ చైర్మన్ ఎన్నిక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి పరాభవాన్ని మిగల్చనుంది. విప్ జారీ చేసి వైస్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలని ప్రసన్న కన్న కలలు భగ్నమయ్యాయి. బుచ్చి పట్టణ వైసిపి కౌన్సిలర్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి జై కొడుతూ సైకిల్ ఎక్కేస్తున్నారు. బుచ్చి నగర పంచాయతిలో జరగనున్న వైస్ చైర్మన్ ఉపఎన్నికలో నిన్నటి దాకా అభ్యర్థిని బరిలో దింపుతానని ప్రగల్భాలు పలికిన ప్రసన్న ఇప్పుడు అంతర్మథనంలో పడ్డారు. వైసిపి కౌన్సిలర్ల వలసలు చూసాక నిన్నటి దాకా విప్ జారీ పై హడావుడి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం డీలా పడి పోయింది. వైసిపి సీనియర్ నాయకులు ఇప్పగుంట మల్లారెడ్డి నేతృత్వంలో 10 వార్డు కౌన్సిలర్ బెళుం మల్లారెడ్డి తో పాటు బుచ్చి మండల వైసిపి కన్వీనర్ టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కంఠం నరసింహులు, ఆర్వేరవి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ తాము టిడిపి బాట పట్టామన్నారు.వేమిరెడ్డి దంపతులనాయకత్వంలో బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలను మభ్యపెట్టిన చంద్రబాబు

: ఆనం విజయకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేని పథకాలను గురించి ఎన్నికలలో ప్రచారం చేసిన చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టిన ఈ కూటమి నాయకులు నేడు ఎన్నికలలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టకుండా అనవసరంగా కల్లబొల్లి మాటలు చెబుతూ జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని ఈ సందర్భంగా కూటమి నాయకులను ఒక హెచ్చరిస్తున్నామని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంనందు నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి శుక్రవారం నిర్వహించినమీడియా సమావేశం అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఇప్పటికే విసుగెత్తి చీదరించుకుంటున్నారని కనుక ఇప్పటికైనా తమ పద్ధతిని మార్చుకొని ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలనిఆనంవిజయకుమార్ రెడ్డికోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనవసరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ఒక్కొక్కసారి ఒక్కొక్క విధంగా జగన్మోహన్ రెడ్డిపై అనవసరపు ఆరోపణలు చేయడం మానుకొని ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కోసం పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం మీకు సంబంధించిన పలువురు కార్పొరేటర్లువై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి మున్సిపల్ స్కూల్‌ను హై స్కూల్‌గా అప్ గ్రేడ్ చేయాలి

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

విశాలాంధ్ర -కావలి: కావలి జనతా పేటలో ఉన్న ఆంధ్రకేసరి ప్రాథమిక ఉన్నత పాఠశాలను డి గ్రేడ్ (6,7,8 తరగతులను తీసివేసే) ఆలోచనను మానుకొని హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఈరోజు విద్యార్థులతో కలిసి స్కూల్ వద్ద ఆందోళన చేశారు. హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తల్లిదండ్రులు స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆంధ్ర కేసరి స్కూలును హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్కూలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి స్కూలును హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేసి స్కూలు అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు పాటుపడాలని అన్నారు. మరి కొంతమంది తల్లిదండ్రులు మాట్లాడుతూ.... 71 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆంధ్ర కేసరి స్కూలును డి గ్రేడ్ చేయడం సరికాదని తక్షణమే హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ మరియు హై స్కూల్ మాత్రమే ఉండాలని ప్రభుత్వం తెచ్చిన జీవోను ఆంధ్రకేసరి స్కూలుకు మినహాయించాలని అన్నారు. మొత్తం స్కూల్ విద్యార్థులు 500 పైగా ఉన్నారని, 6 7 8 తరగతి విద్యార్థులు 180 మందికి పైగా ఉన్నారని హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తే మరింత మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఐదవ తరగతి తర్వాత 60 మంది విద్యార్థులు ఉంటే హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేయవచ్చని జీవో ఉన్నా.. ఇక్కడ 180 మంది విద్యార్థులు ఉన్నా కూడా హైస్కూల్ గా ఎందుకు అప్ గ్రేడ్ చేయరని ప్రశ్నించారు. అలాగే స్కూలుకి అతి దగ్గరలో మున్సిపాలిటీ స్థలం రెండు ఎకరాలకు పైగా ఉందని అందులో ఆంధ్రకేసరి హై స్కూల్ ని నిర్మాణం చేయవచ్చని అధికారులకు సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకోవడానికి అనుకూలంగా ఉండే ఈ స్కూలు ని డీ గ్రేడ్ చేయడం అన్యాయమని అన్నారు. 6 7 8 తరగతి లను తొలగించడం వలన, దగ్గర్లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వలన, అధిక భారంతో ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం కూడా ఉందని అన్నారు. ఇది భవిష్యత్తులో ఆంధ్రకేసరి మునిసిపల్ స్కూలు మనుగడకు కూడా సమస్య అవుతుందని అన్నారు. కనుక తక్షణమే డి గ్రేడ్ ఆలోచనను మానుకొని హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని తల్లిదండ్రులు కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో కు వినతిపత్రం అందించారు.

చెత్త సేకరణ వృత్తిదారులను గుర్తించండి

- అదనపు కమిషనర్ నందన్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, అట్టలు, ఇతర నిరుపయోగ వస్తువులను సేకరించి, మార్కెట్లో విక్రయించి జీవనం సాగించే వృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక భద్రతను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ నందన్ తెలియజేశారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ను కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం నిర్వహించారు.అనంతరం సమావేశం నిర్వహించి అదనపు కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకం ద్వారా గతంలో 93 మంది భూగర్భ డ్రైన్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు ఐదు లక్షల విలువైన ఉచిత వైద్య సేవలు పొందే ఆయుష్మాన్ కార్డులను అందించామని తెలిపారు. ప్రస్తుతం నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య నోడల్ అధికారిగా, 30 మంది వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శుల బృందం నూతనంగా సర్వేలు నిర్వహించనున్నారని తెలిపారు. సచివాలయాల పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించుకునే వారి వివరాలను యాప్ ద్వారా నమోదు చేయించి, ఆ వృత్తిలో కొనసాగుతున్న వారందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నామని వివరించారు. ఎక్కువ సంఖ్యలో వ్యర్థాలను సేకరించే వారికి ఉచిత వాహనాలను అందించి వారి కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సేవలు అందించేలా ఆయుష్మాన్ కార్డులను అందజేస్తామని తెలిపారు. నిరుపేద ప్రజల జీవన భద్రతను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని అదనపు కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ సాయి కృష్ణ, శానిటేషన్ సూపర్వైజర్ నరసింహారావు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

డీవీ కృష్ణా రెడ్డిని కలిసిన

రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టర్

విశాలాంధ్ర -కావలి: జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సౌజన్యంతో శంకరన్ రిసో ర్స్ సెంటర్ ను ప్రభుత్వ బి. సి బాలుర వసతి గృహము నెం 1 వెంగళ్ రావు నగర్ కావలి నందు ప్రారంభోత్సవ, కార్యక్రమునకు ఆహ్వానించారు. పై కార్యక్రమము గురించి తెలియ చేస్తు ప్రభుత్వం ఆధునిక ప్రపంచంలో ఇంటర్నెట్ అందించిన అవకాశములను అంది పుచ్చుకొని లిడిజిటల్ కంటెంట్ సౌజన్యముతో ప్రభుత్వవసతి గృహ విద్యార్థులు ముఖ్యంగా 9వ మరియు 10 వ తరగతి విద్యార్థులు పఠనాశక్తీని పెంపొందించుకోవడానికి, పాఠ్యంశము లపై మరింత, పట్టును పెంచడానికి, మనో వికాసానికి, వ్యక్తిత్వ వికాశానికి దోహదం చేయుటకు దివంగత విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ ర్ శంకరన్ పేరుపై ఏర్పాటు చేసినశంకరన్ రిసోర్స్ సెంటర్ ను ప్రారంబించుటకు ప్రియతమ శాసనసభ్యులను, ఆహ్వానించడం జరిగింది. సానుకూలంగ స్పందించి, ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్నమంచి కార్యక్రమము, త్వరలో ప్రారంభోత్సవ తేదీని తెలియ చేస్తామని తెలిపారు. పై కార్యక్రమంలో కావలి డివిజన్ సహాయ బిసి సంక్షేమాధికారి రవికుమార్, (ఫ్ ఏ సి) విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్. బాష, సంక్షేమాధికారులు, ఎం జయరామయ్య, బి కె . చలపతి రావు, శ్రీకాంత్‌లు గౌరవ శాసన సభ్యులకి మనః పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

ఉత్తమ పంచాయతిగా మిక్కిలింపేట

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కొడవలూరు మండలం మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామ సర్పంచ్ గ్రామాభివృద్ధికి పాటు పడాలని కోరారు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో ప్రత్యేక శ్రద్ధ చూపి జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్ గా ప్రశంసలందుకున్న కొడవ లూరు మండలం మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్ రెడ్డిని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హులకు చేర్చడంలో గ్రామ సర్పంచులు చొరవ చూపాల న్నారు. గ్రామాలలో ప్రజలకు సురక్షిత తాగునీటి సదుపాయాలతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు.

కుంభమేళాకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నుండి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆంధ్రప్ర దేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సులు నెల్లూరు నుండి బయలుదేరి విజయవాడ, రాజమహేంద్రవరం, అన్నవరం, విశాఖపట్నం, పూరి, కోణార్క్, భువనేశ్వర్, కటక్,చండీపూర్, గయ, బుద్ధగయ, కాశీల మీదుగా కుంభమేళా జరిగే ప్రయోగ్ రాజ్‌కు చేరుకుంటాయన్నారు. తిరుగు ప్రయాణంలో ప్రయోగరాజ్ నుంచి శ్రీకూర్మం, అరసవెల్లి, విశాఖపట్నం, విజయవాడ మీదుగా నెల్లూరుకు వస్తాయన్నారు. కుంభమేళాకు వెళ్లే ఈ ప్రత్యేక బస్సులు ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 6 గంటలకు నెల్లూరులోని శ్రీరాజరాజేశ్వరి ఆలయం వద్ద నుండి బయలుదేరి ఫిబ్రవరి 18వ తేదీ తిరిగి నెల్లూరు చేరుకుంటా యన్నారు. ఇందులో పెద్దలకు రూ. 25 వేల రూపాయలు, పిల్లలకు రూ 22,500 రూపాయలు ఛార్జీగా వారు పేర్కొన్నారు. అల్పాహారం, భోజనం ఖర్చులు ఎవరికి వారే భరించాలన్నారు. ఇతర వివరాలకు డివిజనల్ మేనేజర్ 9848007024 ను సంప్రదించాలన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర- కావలి రూరల్: విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించినందుకు గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ఉద్యోగిగా జిల్లా అధికారుల చేతుల మీదగా అవార్డు పొందిన కావలి ఎంపీడీవో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బి హంస వేణిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి మరియు మండల విస్తరణ అధికారి సమద్, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ కలిసి ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.